నేటి దినపత్రిక
# సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
ENTERTAINMENT UNLIMITED
శుక్రవారం 11 ఏప్రిల్ 2025
suryachitramagazine@gmail.com





# కిక్కిస్తున్న క్యూట్ లేడీ

సూర్య చిత్ర
నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
ENTERTAINMENT UNLIMITED
శుక్రవారం 11 ఏప్రిల్ 2025



ఇండియన్ సినిమా లెజెండ్రీ యాక్టరస్ శ్రీదేవి క్యూట్ డాటర్ జాన్వీ కపూర్ మరోసారి తన సొగసులు చూపిస్తూ కుర్రకారు హృదయాలను కొల్లగొడుతోంది. అందంలో తల్లిని మించిపోయిన జాన్వీకపూర్ లేటెస్ట్‌గా మోడ్రన్ డ్రెస్సులో అదిరిపోయే ఫోటోషూట్ చేసి మతిపోగొడుతోంది. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి పదేళ్లు కావస్తున్నా..ఈ ముద్దుగుమ్మ సినిమాల్లో పెద్ద సక్సెస్ కాలేదు. కాని మోడలింగ్, ప్రమోషన్స్, సోషల్ మీడియాలో మాత్రం క్రేజ్ హీరోయిన్స్ కంటే రెట్టింపు సొంతం చేసుకుంది. అందుకే ఫోటోషూట్ షేర్ చేసిన కాసేపట్లోనే 7లక్షలకుపైగా లైక్స్ వచ్చాయి. ఫిల్టర్ టాప్ స్లీవ్‌లెస్ మోడ్రన్ డ్రెస్సులో సీతాకోకచిలుక స్టైల్లో తన ఎద పరువాలు, క్లీవేజ్ పార్ట్ చూపిస్తూ అబ్బాయిల చూపులకు వలపుల వల విసిరింది జాన్వీకపూర్. బాలీవుడ్ బిగ్ ప్రొడ్యూసర్ బోనీకపూర్ డాటర్‌గానే కాకుండా సొంతగా బిజినెస్ ప్లాన్ చేస్తున్న ఈ ముద్దుగుమ్మ రీసెంట్‌గా సౌత్ ఫిల్మ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. లైట్ గ్రీన్ కలర్ డ్రెస్సుకి మ్యాచింగ్ డైమండ్ నెక్లెస్ పెట్టుకున్న జాన్వీకపూర్ హై హీల్స్ కూడా మ్యాచింగ్ వేసుకొని తన తైస్ చూపిస్తూ కుర్రాళ్లలో తిక్కరేపుతోంది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్‌తో పెద్ది సినిమాలో నటిస్తోంది. టాలీవుడ్ డెబ్యూ మూవీ తారక్‌తో దేవరలో జస్ట్ హార్ట్ టచ్ చేసిన జాన్వీకపూర్ ఆ సినిమా సీక్వెల్‌లో ..రామ్‌చరణ్, బుచ్చిబాబు కాంబోలో వస్తున్న పెద్ది సినిమాలో మరింత గ్లామర్ ఒలకబోయనుంది.





# కిక్కిస్తున్న క్యూట్ లేడీ

నేటి దినపత్రిక
# సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
ENTERTAINMENT UNLIMITED





‘ఓదెల రైల్వే స్టేషన్’ లాక్‌డౌన్ టైమ్‌లో ధైర్యం చేసి తీసిన ఓటీటీ సినిమా. అది ఊహించని విజయాన్ని సాధించింది. సినిమా చేసేటప్పుడుకానీ. స్ట్రీమింగ్ అయి ప్రేక్షకాదరణ పొందుతున్నప్పుడుకానీ.. భవిష్యత్తులో దీనికి ఇంత గ్రాండ్ స్కేల్‌లో సీక్వెల్ వస్తుందని మేం ఎవ్వరం అనుకోలేదు. ఓ విధంగా ఇది మాఅందరికీ ఊహించని అదృష్టం.’ అని హెబ్బాపటేల్ అన్నారు. నాగ సాధువుగా మిస్టరీ ఎనర్జీతో కూడిన పాత్రలో తమన్నా నటించిన చిత్రం ‘ఓదెల 2’.

ఓటీటీ హిట్ ‘ఓదెల రైల్వేస్టేషన్’ చిత్రానికి ఇది సీక్వెల్. హెబ్బా పటేల్, వశిష్ట ఎన్.సింహా ముఖ్య పాత్రధారులు. దర్శకుడు సంపత్ నంది సూపర్‌విజన్‌లో అశోక్ తేజ దర్శకత్వంలో డి.మధు నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 17న విడుదల కానుంది. ఈ సందర్భంగా గురువారం హెబ్బాపటేల్ విలేకరులతో ముచ్చటించారు.

‘ఓదెల రైల్వే స్టేషన్’కీ ఈ సినిమాకు అస్సలు సంబంధం లేదు. ఫస్ట్‌పార్ట్ అవుట్ అండ్ అవుట్ మర్డర్ మిస్టరీ. ఇదేమో సూపర్ నాచురల్ థ్రిల్లర్. ‘ఓదెల’కంటే ఇది మచ్ బిగ్గర్. ఆడియన్స్‌కి థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే అద్భుతమైన ఎలిమెంట్స్ ఉంటాయి ఇందులో.




నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
ENTERTAINMENT UNLIMITED




సోషల్ మీడియాలో ఎవరు ఎప్పుడు ట్రెండ్ అవుతారో చెప్పలేం. అలా ఈ హాట్ బ్యూటీ ఇప్పుడు యమా ట్రెండింగ్ అవుతోంది. ఈ బ్యూటీ ఓరకంటతో చూస్తున్న ఫోటోలు నెట్టింట తెగ ట్రెండ్ అవుతోంది. ఇంతకీ ఆమె ఎవరా అని అనుకుంటున్నారా.! కేవలం ఒకే ఒక్క తెలుగు సినిమా చేసిన ఈమె మరెవరో కాదు.. వామికా గబ్బి. సుధీర్ బాబు హీరోగా తెరకెక్కిన 'భలే మంచి రోజు' సినిమాతో టాలీవుడ్‌కి పరిచయమైంది. ఈ మూవీ కమర్షియల్‌గా ఫెయిల్ కావడంతో వామికా మళ్లీ తెలుగులో మరే చిత్రంలో నటించలేదు. పంజాబీ, హిందీ, మలయాళం, తెలుగు సినిమాల్లో నటించింది వామికా గబ్బి. 2007లో 'జబ్ వి మెట్' సినిమాతో సినీ ఇండస్ట్రీలోకి వచ్చినా.. ఇప్పటివరకు ఈ బ్యూటీకి సరైన బ్రేక్ దక్కలేదు.

# సూర్య చిత్ర

www.suryaa.com

సినిమా ప్రత్యేక అనుబంధం

ENTERTAINMENT UNLIMITED






మ్యూజిక్ వీడియోలు, మోడలింగ్ అసైన్ మెంట్స్ తో పాపులారిటీ పెంచుకుంది ముంబై బ్యూటీ సాక్షి మాలిక్. ఫిట్‌నెస్ వీడియోలతోను ఇన్‌స్టాలో ఫాలోయింగ్ పెంచుకుంది. ఈ బ్యూటీ కార్తీక్ ఆర్యన్ నటించిన సోను కే టిటు కి స్వీటీ బోమ్ డిగ్గీ డిగ్గీ... పాటలో మెరుపులు మెరిపించింది. సాక్షి స్టన్నింగ్ అప్పియరెన్స్ ఇప్పటికీ యూట్యూబ్ లో కుర్రకారుకు స్పెషల్ ట్రీట్ అనడంలో సందేహం లేదు. సాక్షి సోషల్ మీడియాల్లోను స్పీడ్ గా ఉంది. ఇన్ స్టాలో లక్షల్లో ఫాలోవర్స్ ని సంపాదించిన ఈ బ్యూటీ నిరంతర ఫోటోషూట్లతో వేడెక్కిస్తోంది. తాజాగా సాక్షి పింక్ బికినీలో స్పెషల్ ఫోటోషూట్‌ని షేర్ చేసింది. ఈ ఫోటోలలో రకరకాల భంగిమల్లో సాక్షి ఇచ్చిన ట్రీట్ యువతరం హృదయాలను దోచుకుంది. పింక్ బికినీలో సాక్షి అందాల జాతర ఫిదా చేస్తోంది. మైనస్ 30 డిగ్రీల చలిలో బికినీ షూట్ లో పాల్గొన్నట్టు సాక్షి తెలిపింది. గత వారం 30 డిగ్రీల వేడి వాతావరణంలో ఉన్నాను. ఇప్పుడు చలికి గడ్డకట్టే వాతావరణంలో ఫోటోషూట్ లో పాల్గొన్నట్టు వెల్లడించింది. ఈ ముంబై బ్యూటీ టాప్ మోడల్ గా టీవీ కమర్షియల్స్ తో ఆడియెన్ కి చేరువైంది. మారుతి ఆటో ఎక్స్ పో-2020 వేదికపై బ్రాండ్ అంబాసిడర్ గా హృదయాలను దోచుకుంది. ఆ తర్వాత సాక్షి సినీరంగంపై దృష్టి సారించింది.

సూర్య చిత్ర
నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
ENTERTAINMENT UNLIMITED





ఓవర్ నైట్ స్టార్ డమ్ అందుకున్న హీరోయిన్లలో కృతి శెట్టి పేరు ముందు వరుసలో ఉంటుంది. తన తొలి సినిమా ఉప్పెనతో యూత్ ఆడియన్స్ మనసు దోచుకుంది కృతి శెట్టి. అమ్మడి చురకత్తుల్లాంటి చూపులకు యువత పడిపోయింది. తనదైన నటనతో పాటు క్యూట్ లుక్స్‌తో యూత్ ఆడియన్స్‌కి వల వేసింది కృతి శెట్టి. దీంతో ఒక్కసారిగా ఈ హీరోయిన్ పాపులర్ అయింది. ఆ తర్వాత వరుస సినిమా ఆఫర్స్ రావడంతో కృతి పేరు జనం నోళ్ళలో నానిపోయింది. ఉప్పెన తర్వాత నాని సరసన 'శ్యామ్ సింగ రాయ్', నాగ చైతన్య సరసన 'బంగార్రాజు' సినిమాల్లో నటించి తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరైంది. ఈ రెండు సినిమాల్లో కూడా ఆమె నటనకు సూపర్ రెస్పాన్స్ వచ్చింది. ఆ తర్వాత రామ్ పోతినేని హీరోగా వచ్చిన ది వారియర్ చిత్రంతో ప్రేక్షకులను పలకరించింది కృతి శెట్టి. ఈ సినిమాలో రామ్‌కి జోడీగా మంచి మార్కులు కొట్టేసింది. దీంతో అమ్మడి క్రేజ్ మరో మెట్టు ఎక్కింది.

నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
ENTERTAINMENT UNLIMITED





యాంకర్ అనసూయ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అనసూయ ఏం చేసిన కూడా సంచలనమే అన్నట్టుగా ఉంటుంది. న్యూస్ రీడర్‌గా కెరీర్ మొదలు పెట్టిన అనసూయ తరువాత యాంకర్‌గా , హీరోయిన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ఇలా పలు విభిన్న పాత్రల్లో కనిపిస్తూ మెప్పిస్తోంది. ముఖ్యంగా జబర్ధస్త్ షో ద్వారా మంచి పాపులారిటీని సంపాదించుకున్న అనసూయ..తద్వారా పలు సినిమాల్లో కూడా ఛాన్స్‌లు కొట్టేసింది. క్షణం, రంగస్థలం,కథనం, విమానం , పుష్ప, కిలాడి మొదలగు సూపర్ హిట్ సినిమాల్లో నటించింది. ముఖ్యంగా రంగస్థలం సినిమాలో రంగమ్మత్తగా అనసూయ నటనకు మంచి గుర్తింపు దక్కింది. వరుస సినిమాల్లో నటిస్తూ బిజీ ఆర్టిస్ట్‌గా మారిపోయింది.. హీరోయిన్లతో సమానంగా అనసూయ క్రేజ్ ఉందంటే.. ఆమె ప్రభావం ఎంతలా ఉందో అర్థం చేసుకోవచ్చు. సోషల్ మీడియాలో చెక్కుచెదరని అభిమానగణం ఆమె సొంతం. అనసూయకు సోషల్ మీడియాలో మిలియన్ల సంఖ్యలో ఫాలోవర్లు ఉన్నారు. ఆమె కోసమే కొందరు దర్శకులు కథలు రాస్తున్నారంటే..అనసూయ ప్రభావం ఎంతలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అందం , అభినయం రెండు ఉన్న అనసూయకు వివాదాలు కూడా కొత్తేం కాదు. బహిరంగంగానే ముద్దులు, హగ్గులు, బికినీలతో రచ్చ చేస్తూ..ట్రోలింగ్ బారిన పడుతున్నారామె. ఇక హీరో విజయ్ దేవరకొండతో వివాదం గురించి అందరికి తెలిసిందే. తనని విమర్శించిన వారికి అదే రీతిలో ధీటుగా సమాధానం కౌంటరిస్తుంటుంది ఈ హ్యాట్ బ్యూటీ. ఈ హ్యాట్ బ్యూటీ 39 ఏళ్ల వయస్సులో కూడా యంగ్ స్టార్స్‌కు గట్టి పోటినిస్తోంది.

సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
ENTERTAINMENT UNLIMITED





టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అందాల ముద్దుగుమ్మ సమంత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ బ్యూటీ సొంతం. అంతే కాకుండా సినిమాలకు బ్రేక్ ఇచ్చినా ఇప్పటికీ నెంబర్ వన్ హీరోయిన్ గా కొనసాగుతూ, ఈ బ్యూటీ మంచి క్రేజ్ సంపాదించుకుంటుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే సమంత, అప్పుడప్పుడు తన గ్లామర్ ఫొటోస్ షేర్ చేస్తూ.. తన అందాలతో అభిమానులను సర్ప్రైజ్ చేస్తుంటుంది. తాజాగా చీరలో ఉన్నఫొటోస్ షేర్ చేసింది. ఏమాయ చేశావే సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమకు పరిచయమైన ఈ బ్యూటీ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఏమాయ చేశావే అంటూ టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చి, కుర్రకారు మనసు దోచేసింది ఈ చిన్నది. మొదటి మూవీనే బ్లాక్ బస్టర్ హిట్ అవ్వడంతో సమంతకు లక్కు కలిసి వచ్చింది. కెరీర్ పీక్ స్టేజ్ లో ఉన్నసమయంలోనే ఈ అమ్మడు వివాహం, డివోర్స్ ,మయోసైటీస్ ఇలా అనేక సమస్యలతో సతమతమయ్యి, కొన్ని రోజులు సినిమాలకు బ్రేక్ ఇచ్చి, వెకేషన్స్ కు వెళ్తూ, తన ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టింది.

నేటి దినపత్రిక
# సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
ENTERTAINMENT UNLIMITED



ఫెమినా మిస్ ఇండియా 2018 పోటీల్లో హర్యానా తరపున ప్రాతినిధ్యం వహించిన ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి. మిస్ ఇండియా గ్రాండ్ ఇంటర్నేషనల్ 2018 కిరీటాన్ని గెలుచుకున్న మీనాక్షి చౌదరి టాలీవుడ్‌లో 2021లో ఇచట వాహనములు నిలుపరాదు సినిమాతో పరిచయం అయింది. ఆ సినిమా నిరాశ పరచినా త్రివిక్రమ్ దృష్టిలో పడింది. ఆ సమయంలోనే మీనాక్షి చౌదరి నటన గురించి త్రివిక్రమ్ అభినందించాడు. అంతే కాకుండా ఆమెకు మంచి భవిష్యత్తు ఉంటుంది అన్నాడు. కట్ చేస్తే ప్రస్తుతం టాలీవుడ్‌లో మీనాక్షి పరిస్థితి ఏంటో అందరికీ తెల్సిందే. మోస్ట్ వాంటెడ్ హీరోయిన్స్ జాబితాలో మీనాక్షి చౌదరి నిలిచింది.



నేటి దినపత్రిక
# సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
ENTERTAINMENT UNLIMITED





తెలుగు సినీ పరిశ్రమలో తెలుగు అమ్మాయిలని తక్కువ చేసి చూస్తారు, వాళ్ళకి హీరోయిన్ ఛాన్సులు ఇవ్వరు అనే భావన చాలా మందిలో ఉంది. కానీ హార్డ్ వర్క్, డెడికేషన్ వంటి వెపన్స్ కలిగి ఉంటే కచ్చితంగా అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చు అని కొంతమంది తెలుగమ్మాయిలు ఎప్పటికప్పుడు ప్రూవ్ చేస్తూనే ఉన్నారు. అలాంటి వాళ్లలో అనన్య నాగళ్ళ ఒకరు. స్వతహాగా సాఫ్ట్ వేర్ ఇంజినీర్ అయినప్పటికీ సినిమాపై ఉన్న ఫ్యాషన్ తో నటిగా మారారు అనన్య నాగళ్ళ.కెరీర్ ప్రారంభంలో 'షాదీ' వంటి షార్ట్ ఫిల్మ్ లో నటించి నటిగా గుర్తింపు తెచ్చుకున్నారు. వెంటనే 'మల్లేశం' తో ఆమె సినీ ప్రస్థానం మొదలైంది. ఆ సినిమాలో చక్కని కట్టు బొట్టుతో కనిపించి అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించారు. వెంటనే 'ప్లే బ్యాక్' అనే సినిమాలో మరో వైవిధ్యమైన పాత్రలో నటించి మెప్పించారు. దీంతో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన 'వకీల్ సాబ్' సినిమాలో నటించే ఛాన్స్ దక్కించుకున్నారు.అటు తర్వాత 'తంత్ర' 'పొట్టేల్' 'బహిష్కరణ'(వెబ్ సిరీస్) 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్' వంటి ఎన్నో వినూత్నమైన సినిమాల్లో వైవిధ్యమైన పాత్రలతో మెప్పించారు. ఇదిలా ఉంటే.. అనన్య నాగళ్ళ ఇప్పుడు స్మాల్ స్కేల్ విమెన్ సెంట్రిక్ సినిమాలకు కేరాఫ్ అడ్రెస్ గా మారిపోయారు.




నేటి దినపత్రిక సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
ENTERTAINMENT UNLIMITED

ఈ సమ్మర్ సీజన్‌లో ప్రేక్షకులను నవ్వుల వర్షంతో ముంచెత్తేందుకు సిద్ధమైన రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'వర్జిన్ బాయ్స్' సినిమా రిలీజ్‌కు సిద్ధమైంది. గీతానంద్-మిత్రా శర్మ హీరో హీరోయిన్లుగా రాజ్ గురు ఫిలిమ్స్ పతాకంపై రాజా దరపునేని నిర్మాతగా, దయానంద్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం యువతను ఆకర్షించే కథాంశంతో హాట్ టాపిక్‌గా మారింది. స్మరణ్ సాయి, మార్తాండ్ కె వెంకటేష్, వెంకట ప్రసాద్ లాంటి టెక్నీషియన్స్ ఈ సినిమాకి పని చేస్తున్నారు.

సినిమా పోస్టర్ చూస్తుంటేనే దాని ఫన్ ఎలిమెంట్ ఏంటో అర్థమవుతుంది. ఓ అందమైన అమ్మాయి ముఖం, అందులో ఆమె పెదాలపై ముగ్గురు యువకులు విభిన్న శైలిలో కనిపించడం ఆకర్షణీయంగా ఉంది. పోస్టర్ చూస్తుంటే చాలా క్రేజీ వైబ్స్ వస్తున్నాయి. ఈ పోస్టర్ లో అమ్మాయి పెదాలపై ఒకరు కలర్‌ఫుల్ షార్ట్స్‌లో, మరొకరు స్కేట్‌బోర్డ్‌తో, మరోకరు మ్యాగజైన్‌తో నవ్వుతూ కనిపించడం ఈ సినిమా యొక్క హాస్య రాగాన్ని సూచిస్తోంది. 'బ్రో.. ఆర్ యు వర్జిన్?' అనే ట్యాగ్‌లైన్‌తో ఈ సినిమా యువతలో ఆసక్తిని రేకెత్తిస్తుంది.

ఈ సినిమా రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైన్‌మెంట్‌గా రూపొందుతోందని తెలుస్తోంది. ఈ చిత్రం భారీ ఎత్తున ప్రమోషన్‌లు చేస్తోంది. ఈ సమ్మర్‌లో విడుదల కానున్న ఈ సినిమా బాక్స్‌ఆఫీస్ వద్ద ఘన విజయం సాధిస్తుందని అంచనా వేస్తున్నారు. యువకుల మధ్య నడిచే రొమాన్స్, కామెడీ, ఎమోషన్స్‌తో కూడిన ఈ సినిమా థియేటర్లలో మరింత ఉత్సాహాన్ని రేకెత్తించే అవకాశం ఉంది.మొత్తానికి పోస్టర్ అంచనాలను పెంచేసింది. పోస్టర్ చూస్తుంటే ఈ సినిమా భారీ హిట్ కానుందని తెలుస్తుంది. త్వరలో రిలీజ్ డేట్ పై క్లారిటీ రానుంది.

సూర్య చిత్ర
నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
ENTERTAINMENT UNLIMITED



సిమ్రాన్ కౌర్ హుందాల్ ప్రధానంగా హిందీ టెలివిజన్‌లో పనిచేసే భారతీయ నటి. 2009లో రోష్నీ గుజ్రాల్ సక్సేనా పాత్రలో లవ్ నే మిలా ది జోడితో ఆమె తొలిసారిగా నటించింది. నా ఆనా ఈజ్ దేస్ లాడోలో దియా సాంగ్వాన్ సింగ్ పాత్ర మరియుఅనామికలో అనామికా మల్హోత్రా/చంద్రలేఖ పాత్రలో ఆమె బాగా ప్రసిద్ధి చెందింది.



నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
ENTERTAINMENT UNLIMITED



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ శృతిహాసన్  తన అందాలు చూపిస్తూ నెటిజన్ల చూపులు దోచుకుంటోంది. వెరైటీ డ్రెస్సులో ఒంపు, సొంపులు చూపిస్తూ కుర్రాళ్ల గుండెల్లో దడ పుట్టిస్తోంది. లోకనాయకుడు కమల్‌హాసన్ గారాలపట్టిగా బోల్డెంత పేరు ఉన్నప్పటికి ..తన సొంత టాలెంట్, గ్లామర్‌తోనే స్టార్ హీరోయిన్ అనే పేరు తెచ్చుకుంది. బిగ్ స్టార్స్‌తో స్క్రీన్ షేర్ చేసుకుంటూ తనకు నచ్చినట్లుగా లైఫ్ లీడ్ చేస్తోంది. సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అప్‌డేట్స్ షేర్ చేస్తోంది. శృతిహాసన్ లేటెస్ట్ పిక్స్ వేరే లెవెల్లో ఉన్నాయని నెటిజన్లు తెగ పొగిడేస్తున్నారు. కొన్ని గంటల క్రితం షేర్ చేసిన ఈఫోటోలకు లక్షకు పైగా  లైక్‌లు వచ్చాయి. బోల్డ్ అండ్ బ్యూటిఫుల్ అంటూ కామెంట్స్ షేర్ చేస్తున్నారు నెటిజన్లు.



నేటి దినపత్రిక
# సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
ENTERTAINMENT UNLIMITED
శుక్రవారం 11 ఏప్రిల్ 2025


భారతదేశ సినీ ప్రేమికులతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ అభిమానులు ఎదురుచూస్తున్న అత్యంత సన్సేషనల్ కాంబో అల్లు అర్జున్, స్టార్ దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో సన్ పిక్చర్స్ సంస్థ నిర్మించనున్న అత్యంత భారీ చిత్రం, సన్సేషనల్ చిత్రం ప్రకటన అధికారికంగా వచ్చేసింది. స్టార్ డైరెక్టర్ అట్లీ ఫస్ట్ తెలుగు సినిమా ఇది. కాగా ఏప్రిల్ 8 ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా సన్‌పిక్చర్స్ సంస్థ ఈ భారీ ప్రకటనను ఎంతో ప్రెస్టేజియస్‌గా విడుదల చేసింది. ఇండియన్ సినిమా పరిశ్రమలో నూతన ఉత్తేజాన్ని నింపిన ఈ భారీ ప్రాజెక్ట్‌ను ప్రముఖ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ సమర్పణలో పాన్ ఇండియా స్థాయిలో రూపొందనున్న అంతర్జాతీయ ప్రాజెక్ట్ ఇది. లాస్ ఏంజెల్స్‌లోని ఓ స్టూడియోలో ప్రత్యేకంగా హీరో అల్లు అర్జున్, హాలీవుడ్ టెక్నీషియన్స్, దర్శకుడు అట్లీలపై చిత్రీకరించిన ఓ ప్రత్యేక వీడియో ద్వారా ఈ అనౌన్స్‌మెంట్‌ను చేసి అందరిని సంభ్రమశ్చర్యాలకు గురిచేశారు. ఇప్పటివరకు టైటిల్ ఖరారు కాని ఈ పాన్–ఇండియా చిత్రంతో, మూడుముఖ్యమైన సృజనాత్మక శక్తులు ఏకమవుతున్నాయి: భారీ బ్లాక్‌బస్టర్ చిత్రాల దర్శకుడు అట్లీ (జవాన్, థెరి, బిగిల్, మెర్సల్ వంటి చిత్రాలతో ప్రఖ్యాతి గాంచినవాడు)బీ పుష్ప చిత్రంతో ప్రపంచవ్యాప్తంగా అభిమానుల్ని సంపాదించి, ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డు పురస్కారం పొందిన ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌బీ మరియు భారతదేశంలోని అగ్రగణ్య మీడియా సంస్థలలో ఒకటైన సన్ టీవీ నెట్‌వర్క్‌కు చెందిన సన్ పిక్చర్స్.

ప్రస్తుతం ప్రాజెక్ట్ A22 A6గా పిలవబడుతున్న ఈ చిత్రం, భారతీయ విలువలతో కూడిన కథనంతో ఓ భారీ ఎమోషనల్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది. అంతర్జాతీయ స్థాయిలో ఆకర్షణ కలిగించేలా రూపొందించనున్న ఈ సినిమా, భావోద్వేగాలు, మాస్ యాక్షన్, పెద్ద స్కేలు నిర్మాణంతో ఓ చారిత్రక సినిమాగా నిలవనుందని చెప్పబడుతోంది. ఈ ప్రత్యేక వీడియో చూసిన అందరూ ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్, స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో ఓ మ్యాజిక్ జరగబోతుందని, ఈ చిత్రంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన గ్రాఫిక్స్, విజువల్ ఎఫెక్ట్స్, హాలీవుడ్ స్థాయి మేకింగ్ ఉండబోతుందని అర్థమవుతోంది. సంచలన దర్శకుడు అట్లీ తొలిసారిగా తెలుగులో రూపొందిస్తున్న అంతర్ధాతీయ పాన్ ఇండియా సినిమా ఇది.



నేటి దినపత్రిక
# సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
ENTERTAINMENT UNLIMITED





మహేష్ బాబు అక్క మంజుల దర్శకత్వంలో 'మనసుకు నచ్చింది' చిత్రంతో పరిచయమైన హీరోయిన్ అమైరా దస్తూర్. ఆ తర్వాత రాజ్‌తరుణ్‌తో 'రాజుగాడు' సినిమాలో యాక్ట్ చేసింది. తెలుగులో హిట్ కొట్టిన దేవాకట్టా 'ప్రస్థానం' మూవీ హిందీ వెర్షన్‌లో నటించి మెప్పించింది. సంతానం సరసన ఓ తమిళ్ కామెడీ చిత్రంలో చేస్తోంది.

సూర్య చిత్ర
నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
ENTERTAINMENT UNLIMITED





ఆషికా రంగనాథ్ ఒక భారతీయ నటి. మహేష్ బాబు దర్శకత్వం వహించిన రొమాంటిక్ కామెడీ క్రేజీ బాయ్‌లో ఆమె శాండల్‌వుడ్‌లోకి అడుగుపెట్టింది.

కన్నడ నాట 2016 హీరోయిన్ గా తన ప్రయాణాన్ని మొదలు పెట్టిన ఆషిక రంగనాథ్.. ఇప్పటి వరకూ అక్కడ 10 సినిమాల వరకూ చేసింది.

నందమూరి హీరో కల్యాణ్ రామ్ హీరోగా వస్తున్నా అమిగోస్ సినిమా ద్వారా ఈ బ్యూటీ తెలుగు ప్రేక్షకులను పలకరించనుంది.

నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
ENTERTAINMENT UNLIMITED



తెలుగు నటి తేజస్వి మదివాడ మరోసారి సోషల్ మీడియాలో సంచలనం సృష్టించింది. 'కేరింత' సినిమాతో ప్రేక్షకుల మనసు గెలుచుకున్న ఈ భామ, తన అద్భుత నటనతో పాటు గ్లామర్‌తోనూ ఆకట్టుకుంటోంది. అయితే, ఆమె ఎక్కువగా బోల్డ్ పాత్రల్లో కనిపించడంతో అలాంటి అవకాశాలే ఎక్కువగా వచ్చాయి. హర్రర్ జోనర్‌లోనూ తన ప్రతిభను చాటినప్పటికీ, పెద్ద హీరోల సినిమాల్లో ఆమెకు ఇంకా పెద్దగా అవకాశాలు రాలేదు. కానీ, సోషల్ మీడియాలో మాత్రం తేజస్వి ఎప్పటికప్పుడు తన అందంతో హొరెత్తిస్తోంది. తాజాగా మెరూన్ రంగు బికినీలో స్విమ్మింగ్ పూల్ వద్ద తన అందచందాలను ఆవిష్కరించింది. ఈ ఫొటోల్లో ఆమె స్టైల్, ఆకర్షణ అభిమానులను కట్టిపడేస్తోంది. ఈ చిత్రాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. తేజస్వి గతంలో కూడా ఇలాంటి గ్లామరస్ లుక్‌లతో దృష్టిని ఆకర్షించినప్పటికీ, ఈసారి ఆమె లుక్ మరింత ప్రత్యేకమైందని నెటిజన్లు కొనియాడుతున్నారు. సినిమా అవకాశాల కంటే సోషల్ మీడియాలోనే ఆమె ఎక్కువగా హైలైట్ అవుతుండటం గమనార్హం. తేజస్వి తన కెరీర్‌లో ఇకపై ఎలాంటి పాత్రలతో ఆకట్టుకుంటుందో చూడాలి.



తెలుగు సినిమా ఇండస్ట్రీలో పరిచయం అక్కర్లేని ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థలు అన్నపూర్ణ స్టూడియోస్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్. యంగ్ అండ్ డైనమిక్ అఖిల్ అక్కినేని తాజా సినిమాను నిర్మిస్తున్నాయి. అఖిల్ 6ని అక్కినేని నాగార్జున, నాగవంశీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అక్కినేని అఖిల్ పుట్టినరోజును పురస్కరించుకుని అఖిల్ 6వ చిత్రానికి లెనిన్ అనే పవర్‌ఫుల్ టైటిల్‌ని ప్రకటించారు. మురళీ కిశోర్ అబ్బూరు ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. వినరో భాగ్యము విష్ణు కథ చిత్రంతో దర్శకుడిగా పేరు తెచ్చుకున్నారు మురళీకిశోర్ అబ్బూరు. ఇంటన్స్, యాక్షన్ ప్యాక్డ్ ఎక్స్ పీరియన్స్ తో రాయలసీమ నేపథ్యంలో రోమాలు నిక్కబొడుచుకునేలా సాగింది లెనిన్ గ్లింప్స్. టైటిల్ గ్లింప్స్ పవర్‌ఫుల్ విజువల్స్‌తో ప్రారంభమయింది. ఆధ్యాత్మిక అంశాలను చొప్పిస్తూ ఆద్యంతం ఆకట్టుకునే ప్రయత్నం చేశారు మేకర్స్. అఖిల్ అక్కినేని... స్టన్నింగ్ లెనిన్ కేరక్టర్‌కి అద్భుతంగా సూట్ అయ్యారు. ఆయన దట్టమైన మీసం, పొడవాటి జుట్టు, మ్యాచో అవతార్‌కి పక్కాగా సూట్ అయ్యాయి. స్ట్రైకింగ్ స్క్రీన్ ప్రెజెన్స్ తో ప్రేక్షకుల్ని కట్టిపడేశారు అఖిల్.



నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
ENTERTAINMENT UNLIMITED
శుక్రవారం 11 ఏప్రిల్ 2025










నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
ENTERTAINMENT UNLIMITED

రుహానీ శర్మ